DVR & Dr. HS
MIC College of Technology
AUTONOMOUS
(Approved by AICTE & Permanently Affiliated to JNTUK, Kakinada)
Kanchikacherla - 521180, NTR Dist., A.P., India
Phones : 08678 - 273535 / 94914 57799 / 73826 16824
E mail: office@mictech.ac.in, Website: www.mictech.edu.in

Accredited by NAAC With Grade A+
ISO 9001:2015 Certified Institute

# ప్రెస్ నోట్

తేది: 09. 12. 2025

## మిక్ కళాశాల మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మధ్య అవగాహన ఒప్పందం

స్థానిక మిక్ కళాశాల, కంచికచర్ల మరియు విజయవాడలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం (MoU) కుదిరిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్ తెలిపారు.

ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ఆధునిక సాంకేతిక శిక్షణలు, ఆవిష్కరణ కార్యక్రమం, కొత్త సంస్థల పోషణ, పరిశ్రమ ఆధారిత ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమం వంటి అనేక అవకాశాలను పొందనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, ఇరు సంస్థలు కలిసి ఉమ్మడి పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక మార్గదర్శకత్వం, కార్యశాల మరియు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఈ అవగాహన ఒప్పందం పరిశ్రమ – విద్యా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్ సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఇరు వర్గాల ప్రతినిధులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డి. పాండురంగా రావు, మేనేజ్మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. డి. ప్రసాద్, ఏఐ విభాగాధిపతి డా. జి. సాయి చైతన్య కుమార్ మరియు డిప్లొమా విభాగాధిపతి డా. జి. రాజేష్ పాల్గొన్నారు.

DVR & Dr. HS MIC COLLEGE OF TECHNOLOGY
Kanchikacherla
Pin:521180
Ph.273535

(డా. టి. వంశీ కిరణ్)
ప్రిన్సిపాల్
Principal
DVR & Dr. HS MIC College of Technology
Kanchikacherla, NTR District

Contact:
Dr.D Prasad
9440428638


RTIH
JAYAWA

ఈనాడు
epaper.eenadu.net

# మిక్ కళాశాల, రతన్ టాటా ఇన్నోవేషన్ ఒప్పందం



పత్రాలు మార్చుకుంటున్న కళాశాల, కంపెనీ ప్రతినిధులు

**కంచికచర్ల, న్యూస్‌టుడే :** ఆధునిక సాంకేతిక శిక్షణలు, ఆవిష్కరణలు, నూతన సంస్థల పోషణ, పరిశ్రమల ఆధారిత ప్రాజెక్టులు, శిక్షణ కార్యక్రమాలు వంటి అంశాలపై సంయుక్తంగా ముందుకు వెళ్లేందుకు మిక్ ఇంజినీరింగ్ కళాశాల, రతన్ టాటా ఇన్నోవేషన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. టి.వంశీ కిరణ్ తెలిపారు. సంస్థ ప్రతినిధులతో మంగళవారం కళాశాలలో అవగాహన పత్రాలను మార్చుకున్నారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 10/12/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో మిక్ కళాశాల ఒప్పందం

**కంచికచర్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు, అధ్యాపకులు ఆధునిక సాంకేతిక శిక్షణలు వంటి అనేక అవకాశాలను పొందేందుకు వీలుగా కంచికచర్ల మిక్ కళాశాల విజయవాడ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ టీ.వంశీ కిరణ్ చెప్పారు. ఇరు సంస్థలు కలిసి ఉమ్మడి పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక మార్గదర్శకత్వం, కార్యశాల, అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒప్పందం కుదరిందని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో డి.పాండురంగారావు, మేనేజ్‌మెంట్ మెంబర్ సుహాస్, వివిధ విభాగాల అధిపతులు డి.ప్రసాద్, సాయి చైతన్య కుమార్, రాజేష్‌లు పాల్గొన్నారు.

10/12/2025 | NTR VIJAYAWADA(NTR VIJAYAWADA DISTRICT) | Page : 11
Source : https://epaper.andhrajyothy.com

Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

# మిక్ కళాశాల, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అవగాహన ఒప్పందం




**కంచికచర్ల, డిసెంబర్ 9 (ఆంధ్రప్రభ) :** కంచికచర్ల మిక్ ఇంజనీరింగ్ కళాశాల, విజయవాడలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ఆధునిక సాంకేతిక శిక్షణలు, ఆవిష్కరణ కార్యక్రమం, కొత్త సంస్థల పోషణ, పరిశ్రమ ఆధారిత ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమం వంటి అనేక అవకాశాలను పొందనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇరు సంస్థలు కలిసి ఉమ్మడి పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక మార్గదర్శకత్వం, కార్యశాల అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డి. పాండురంగా రావు, మేనేజ్మెంట్ మెంబర్ సుహాస్, ప్రిన్సిపాల్ వంశీ కిరణ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రసాద్, విభాగాధిపతి సాయి చైతన్య కుమార్, డిప్లొమా విభాగాధిపతి రాజేష్ పాల్గొన్నారు.